క్లుప్తంగా

కళాకారుడికి పురస్కారం


అవార్డు అందుకుంటున్న శశికుమార్

ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌కు చెందిన కళాకారుడు తాడేటి శశికుమార్‌కు తిరుపతిలో శ్రీస్వరవాని కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు నేషనల్ పురస్కారం అందజేశారు. ఆదివారం అడవిశ్రీరాంపూర్‌లో శశికుమార్‌ను స్థానిక కళాబృందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అభినందించారు.

నేడు సింగిల్‌విండో గోదాం ప్రారంభం

పెద్దపల్లిరూరల్: అప్పన్నపేట సింగిల్‌విండో పరిధిలో నిర్మించిన గోదాంను సోమవారం స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రారంభిస్తారని అప్పన్నపేట విండో చైర్మన్ సంపత్ తెలిపారు. సహకార సంఘ డైరెక్టర్లు, సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు హాజరు కావాలని కోరారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక


నేహ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి కళాశాల విద్యార్థిని తూముల నేహ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైంది. కరీంనగర్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన నేహ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకుంది. అక్టోబర్ 4 నుంచి 6 వరకు కామారెడ్డిలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని ప్రిన్సిపాల్ ఓదెలు తెలిపారు.

ఏఈవోకు సన్మానం

కాల్వశ్రీరాంపూర్: బదిలీ అయిన కూనారం ఏఈవో రాజును ఆదివారం స్థానిక రైతు వేదిక భవనంలో పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, రైతులు సన్మానించారు. ఏఈవో రైతులకందించిన సేవలను అభినందించారు. పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ ఎంపీపీ సంపత్‌యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు కొట్టె సమ్మయ్య, మొగిలి, దేవయ్య, సత్యనారాయణ, మొగిలి, దాసి రాజేశం, కొమురయ్య పాల్గొన్నారు.

దేహదాన కుటుంబ సభ్యులకు సత్కారం



యైటింక్లయిన్‌కాలనీ: నేత్ర, శరీర, అవయవ దాతల కుటుంబ సభ్యులను ఆదివారం హైదరాబాద్ సుందరయ్య భవన్‌లో ఘనంగా సత్కరించారు. సమాజ హితం కోసం గతేడాది నేత్ర, శరీర, అవయవ దానాలు చేసిన 23 మంది కుటుంబ సభ్యులను అమ్మ నేత్ర అవయవ శరీర దాన సంస్థ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అమ్మ సంస్థ వ్యవస్థాపకులు ఈశ్వర లింగం, జ్యోత్స్న, వసుంధర ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సుబ్బారాజు, వాసన్ ఐ బ్యాంక్ మేనేజర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రోగులను దోచుకోవడం సరికాదు

సుల్తానాబాద్: ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేస్తూ రోగులను దోచుకుంటున్నారని సీపీయూఎస్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేశ్ ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే డాక్టర్లు ప్రైవేట్ నర్సింగ్ పెట్టుకొని రూ.లక్షలు సంపాదిస్తున్నారన్నారు. రక్త పరీక్షలు మొదలుకొని పలు రకాల పరీక్షలు అవసరం లేకున్నా చేసి రూ.వేలు దండుకుంటున్నారని వాపోయారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

జూలపల్లి: మాజీ సర్పంచ్ పొట్టాల మల్లేశం తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పరామర్శించారు. మాజీ ఎంపీపీ విసారపు వెంకటేశం, బండి రాజయ్య, మెండె రాజయ్య, మల్లెత్తుల కనకయ్య, పాలగాని సతీశ్, కొమ్మ ఐలయ్య తదితరులున్నారు.

చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

మంథని: కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఐటీయూ నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనమా.. జలాశయమా?



అధికారుల తప్పిదమో.. పాలకుల ఆదేశాలో తెలియదు కాని.. పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేసిన ప్రాంతం నేడు వనమా.. జలాశయమా అనేది బల్దియా అధికారులు తేల్చాల్సి ఉంది. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్‌లో బల్దియా ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం నేడు జలాశయంగా కనిపిస్తోంది. మరో ప్రాంతంలో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – జ్యోతినగర్

పల్లె ప్రకృతి వనంలో చెట్లేవి?



ర్యాకల్‌దేవుపల్లిలో పల్లె ప్రకృతి వనం పచ్చి గడ్డితో దర్శనమిస్తోంది. పల్లె ప్రకృతి వనంలో మొక్కలు, చెట్లు లేకపోవడం చూస్తుంటే.. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎలా ఉందో అర్థమవుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. – ఎలిగేడు



సుల్తానాబాద్‌రూరల్: మియ్యాపూర్ గ్రామంలో వాగు ఒడ్డు ప్రాంతంలోని వ్యవసాయ పొలాల వద్ద బండపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతోపాటు దొర్లకుండా బండరాళ్లను పెట్టారు. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ప్రసాద్, ఏఈ, కనుకుల, ఫోన్ నంబర్: 9177454567

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

ధూళికట్ట ఊర చెరువు మత్తడి పరిశీలన


మత్తడి రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు: ధూళికట్ట ఊర చెరువు మత్తడితో వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం ఊర చెరువు మత్తడిలో లెవల్ కల్వర్టును పరిశీలించారు. గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ బాలుసాని పరశురాములుగౌడ్, నాయకులు బుద్ధినేని వామన్‌రావు, గొల్లె భూమేశ్, మేచినేని శ్రీనివాసరావు తదితరులున్నారు.

పోచమ్మ తల్లికి పట్నం



జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ సమీపంలో పోచమ్మ తల్లికి పంబాల పూజారులు ఆదివారం పట్నం వేయగా.. గ్రామస్తులు మొక్కులు చెల్లించారు. రెండు రోజులుగా గ్రామంలో పోచమ్మ తల్లికి పలు కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, కుల సంఘాల పెద్దలు లోక రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, బండి స్వామి, చింతమల్ల వీరయ్య, సాగర్, నారాయణ, కొమ్మ ఐలయ్య, మేరుగు రమేశ్, నాడెం శ్రీధర్, పంబాల పూజారులు శ్రీహరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా రక్షణే పోలీసుల ధ్యేయం


కేకేనగర్‌వాసులతో మాట్లాడుతున్న సీఐ

యైటింక్లయిన్‌కాలనీ: ప్రజల రక్షణ, భద్రతకు పోలీసులు పని చేస్తున్నారని గోదావరిఖని టూటౌన్ సీఐ ఎస్.ప్రసాద్‌రావు అన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రామగిరి మండలం వెంకట్రావుపల్లి కేకేనగర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. టూటౌన్ పోలీస్ సిబ్బంది, కేకేనగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీం


అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

పెద్దపల్లిరూరల్: మహిళల భద్రత కోసమే షీటీం బృందాలు పని చేస్తున్నాయని, వేధింపులకు గురైన మహిళలు వెంటనే సెల్ నంబరు 6303923700కు సమాచారమందించాలని ఏఎస్సై మల్లయ్య అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం మైనార్టీ మహిళలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్, సైబర్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. స్నేహలత, సురేశ్ తదితరులున్నారు.

అందరి సహకారంతోనే సొసైటీ అభివృద్ధి

కాల్వశ్రీరాంపూర్: రైతులు, సభ్యుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి పథంలో ఉందని కూనారం పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం అన్నారు. ఆదివారం స్థానిక రైతు వేదిక భవనంలో సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి కృషితో 1962లో ప్రారంభమైన సొసైటీ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొట్టె సమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు డొంకెన మొగిలి, కారుకూరి సత్యనారాయణ, సాదనవేన కొమురయ్య, కొల్లూరి రాజమల్లు, డైరెక్టర్లు, సీఈవో విజేందర్ పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సోమవారం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కార్యదర్శి బూరుగు సంతోష్ తెలిపారు. పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు హాజరు కానున్నారని తెలిపారు.

మంథని: మంథని పీఏసీఎస్ పాలకవర్గ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు హాజరవ్వాలని కోరారు.

కుల నిర్మూలన సదస్సు


మాట్లాడుతున్న నరేశ్

రామగుండం: మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్గాం మండల పరిధి పెద్దంపేటలోని భగత్‌సింగ్ భవన్‌లో కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఇ.నరేశ్ మాట్లాడుతూ.. కుల పీడన, వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొల్లూరి మల్లేశ్, కోడిపుంజుల జ్యోతి, వేల్పుల సాంబయ్య, కోడిపుంజుల భూమేశ్, పైడిపల్లి రమేశ్, బొంతు ఆనంద్, గొట్టె శంకర్, లింగంపల్లి శంకర్, రమేశ్, స్వప్న, మధునమ్మ, అమృతమ్మ, రాజమ్మ, లక్ష్మి తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



స్థానిక గాంధీనగర్ గీతాంజలి పాఠశాలకు చెందిన 2007 బ్యాచ్ విద్యార్థులు స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆడి పాడారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులు కంది రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, తిరుపతిరెడ్డి, రోజా మేరిని ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేశారు. – గోదావరిఖనిటౌన్

కుమారస్వామికి నివాళి


నివాళి అర్పిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఐఎఫ్‌టీయూ నేత కామ్రేడ్ కుమారస్వామి వర్ధంతిని ఆదివారం యైటింక్లయిన్ కాలనీలో నాయకులు ఘనంగా నిర్వహించారు. కాలనీలోని స్మారక స్తూపం వద్ద తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్, జిల్లా అధ్యక్షుడు నరేశ్, మల్లేశ్, రాజనర్సు, బుచ్చమ్మ, రాజేశ్వరి, మదునమ్మ, మల్లయ్య, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు నెలకొల్పాలి


నివాళి అర్పిస్తున్న సీపీఎం ప్రతినిధులు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం పతాకావిష్కరణ చేసి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా కార్యదర్శి ఎం.రామాచారి, అడారి నర్సింగరావు, తూడూరి శ్రీనివాస్, దొంతుల పోశం, మార్త పోశం, కండ శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత


స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

కోల్‌సిటీ: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ అన్నారు. ఆదివారం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్ చెరువు పరిసరాలను శుభ్రం చేశారు. శానిటేషన్ సూపర్‌వైజర్ బండారి రవి, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న సన్నిధిలో పూజలు



మల్లికార్జునస్వామిని దర్శనం చేసుకున్న కౌశిక్ హరి

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు పూజలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఓదెల మల్లన్నను దర్శనం చేసుకున్నారు. మల్లికార్జున స్వామి, సీతారామచంద్రస్వామి, ఖండేలరాయుడు, నందీశ్వరులను దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో సుధాకర్ ఏర్పాట్లు చేశారు.

మల్లన్న సేవలో బీఆర్‌ఎస్ నాయకుడు

బీఆర్‌ఎస్ నాయకుడు కౌశిక్ హరి, రామగుండం 22వ డివిజన్ కార్పొరేటర్ లత కుటుంబ సభ్యులు మల్లికార్జునస్వామిని దర్శనం చేసుకున్నారు. ఆలయ సిబ్బంది మల్లికార్జునస్వామి మెమొంటోను బహూకరించి ఘనంగా సన్మానించారు.

సభ్యత్వ నమోదుకు స్పందన


మాట్లాడుతున్న రాజన్నపటేల్

సుల్తానాబాద్: బీజేపీ సభ్యత్వ నమోదులో యువత నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని మండల అధ్యక్షుడు వేల్పుల రాజన్నపటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు లంక శంకర్, మహేశ్‌పటేల్, వెంకటరెడ్డి, అల్లంకి రాజన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుడా చైర్మన్‌ను కలిసిన నాయకులు



యైటింక్లయిన్‌కాలనీ: సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పోగుల వీరారెడ్డి, తిరుపతిరెడ్డి ఆదివారం కలిశారు. రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు.

అధికారులు హాజరు కావాలి

జూలపల్లి: కుమ్మరికుంటలో సోమవారం నిర్వహించే పౌర హక్కుల దినోత్సవానికి సంబంధిత అధికారులు హాజరు కావాలని తహసీల్దార్ స్వర్ణ సూచించారు. గ్రామంలోని కమ్యూనిటీ భవనంలో పౌరులకు తమ హక్కులు, కుల వ్యవస్థ నిర్మూలన, చట్టాలు, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	09	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	14	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	29	448
పార్వతీపురం స్పెషల్	28	672
పార్వతీపురం సాధారణ	27	336

– వేములవాడ

కార్యవర్గం ఎన్నిక


కార్యవర్గ సభ్యులు

ధర్మారం: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఆదివారం మున్నూరు కాపు సంఘం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పలు అంశాలపై చర్చించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ కొడారి హన్మాన్, గాండ్ల స్వామి, మాజీ వైస్ ఎంపీపీ నార ప్రభాకర్, సలహాదారుడిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహులును సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గందం మల్లయ్య(మల్లాపూర్) కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొమిరిశెట్టి సత్యనారాయణ(నర్సింహులపల్లి), ప్రధాన కార్యదర్శిగా ఆకనవేని రాజ్‌కుమార్(కటికెనపల్లి), ఉపాధ్యక్షులుగా ఆకుల రాజేందర్(మాజీ ఎంపీటీసీ, పత్తిపాక), రాసూరి రాజన్న(మేడారం), ప్రచార కార్యదర్శిగా నార మహేందర్(చింతలపల్లి), సహాయ కార్యదర్శిగా జంగిలి సంతోష్(ఖిలావనపర్తి), కోశాధికారిగా నార సురేందర్(ధర్మారం), సోషల్ మీడియా ఇన్‌చార్జిగా రాసూరి రాజేందర్(మేడారం), సభ్యులుగా ఇమ్మిడిశెట్టి శంకరయ్య, బొలిశెట్టి హరీశ్, కోట సంతోష్, సామ రాజమల్లు, బెల్లాల రమేశ్, మామిడి చంద్రయ్య, ఆకారి లచ్చయ్య, దాసరి శ్రీనివాస్, చేపూరి సత్తయ్య, కోల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

రెండు గ్రూపులుగా..

మండలంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు రెండు గ్రూపులుగా విడిపోయారు. నెల రోజుల క్రితం మున్నూరు కాపు సంఘం అడ్‌హక్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అయితే ఈ కమిటీ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేయాలని నిర్ణయించకొని సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఇదే సమయంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కొందరు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి మండల అధ్యక్షుడిగా తమ పార్టీకి చెందిన వ్యక్తిని ఎన్నుకునేందుకు మద్దతు కోరినట్లు సమాచారం. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి సభ్యత్వ నమోదు చేశారు. మరో వర్గం సభ్యులు సోమవారం మరో కమిటీని ఎన్నుకోనున్నట్లు సమాచారం.

ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మయ్య


కార్యవర్గ సభ్యులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొట్టె లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా గుంటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజమల్లు, సంయుక్త కార్యదర్శిగా అలుగువెల్లి కృష్ణారెడ్డి, కోశాధికారిగా దీటి సతీశ్, 11 మంది సభ్యులు ఎన్నికయ్యారు.

పేకాట స్థావరంపై దాడి

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ సంజయ్ గాంధీనగర్‌లో ఆదివారం రాత్రి పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేకాట సావరంపై దాడి చేశారు. ఎనిమిది మంది పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద రూ.8,040 నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నాయక్ చందు, సునాని రాము, మైరాజు నాయక్, మంత్రి సాగర్, తాండి శివ, డి.ఉపేందర్, కృష్ణరావు, రాజేశం దుర్గపై ఎస్సై సతీశ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

ఓదెల: ఓదెల గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఎల్‌వీపీ సహకారంతో నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో 300 మందికి ఉచితంగా పరీక్షలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై జి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. నేత్ర, అవయవ దానాలు చేయటంలో అందరూ ముందుండాలన్నారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ మేరుగు భీష్మాచారి పాల్గొన్నారు.